

దండేపల్లిలో నినదిస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, జడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్



దండేపల్లిలో సమావేశానికి హాజరైన ప్రజలు

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

- అభివృద్ధి చేశా.. మళ్లీ ఆశీర్వదించండి
- 3గంటల కరెంట్‌తో రైతులకు నష్టం
- కరెంట్, నీళ్లు ఇచ్చాం... పంటలు కొంటున్నాం
- అభివృద్ధి, సంక్షేమం చూసి ఓటేయాలి
- ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

ఎల్కతుర్తి, నవంబర్ 26 : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు పారదర్శకంగా ప్రజలకు అందుతాయని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. మండలంలోని దండేపల్లి, పోలాడిపల్లి, కేశవాపూర్, ఎల్కతుర్తి గ్రామాల్లో జడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్‌కుమార్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మహిళలు కోలాటాలు, బతుకమ్మలు, డప్పుచప్పుళ్లతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ గతంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే ఎన్నో పైరవీలు చేసేవారని, ఇప్పుడు ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా సంక్షేమ ఫలాలు ప్రజలకు అందిస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వాదేనన్నారు. ఒకప్పుడు కరువు, కరెంట్ కోతలతో రైతులు ఇబ్బంది పడ్డారని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో రైతన్నలు నేడు 24గంటల కరెంట్, సాగునీటితో ఆనందంగా పంటలు పండించుకుంటున్నారని, పండిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసి, రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నదని చెప్పారు. గత ప్రభుత్వాల పాలనను ప్రజలు చూశారని, బీఆర్ఎస్ ప్రాలనను బేరీజు వేసుకొని ప్రజలు నిర్ణయం తీసుకోవాలన్నారు. ప్రతిపక్షాల మాయమాటలు నమ్మవద్దని సూచించారు.

**కాంగ్రెస్ తాత్సారంతో బలిదానాలు**

**-జడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్‌కుమార్**

ప్రత్యేక తెలంగాణ కోసం సీఎం కేసీఆర్ అలుపెరగని ఉద్యమాలు చేశారని, కానీ కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వకుండా తాత్సారం చేయడంతోనే అనేక మంది బలిదానాలు చేసుకున్నారని జడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్‌కుమార్ అన్నారు.

పోరాడి సాధించుకున్న తెలంగాణను సీఎం కేసీఆర్ అన్ని విధాలా అభివృద్ధి చేసి, దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపారని, హుస్నాబాద్ నియోజకవర్గాన్ని కూడా ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ ఆదర్శంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. ప్రజలు పనిచేసే ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు.

### బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

మండలంలోని దండేపల్లి, కేశవాపూర్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సూరారం నుంచి 100మంది ముదిరాజ్ కులస్తులు, కేశవాపూర్ నుంచి 50మంది, దండేపల్లి నుంచి 20మంది, ఆరెపల్లి నుంచి 15మంది బీఆర్ఎస్‌లో చేరగా, వారికి గులాబీ కండువా కప్పి ఎమ్మెల్యే బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు.

# ప్రతిపక్షాల మాయలో పడొద్దు

- బీఆర్ఎస్‌కు మించిన మ్యానిఫెస్టో లేదు
- పేదల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం
- మరోసారి ఆశీర్వదించండి..
- హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్



కొత్తపల్లిలో ప్రజలకు అభివాదం చేస్తున్న వొడితెల సతీశ్ కుమార్

భీమదేవరపల్లి, నవంబరు 26 : ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలు కల్లబొల్లి మాటలు మాట్లాడుతారని, వారి మాయలో పడవద్దని హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్ కుమార్ అన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారంలో భాగంగా బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ రూపొందించిన మ్యానిఫెస్టోకు మించింది మరొకటి లేదన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కేసీఆర్ నిరంతరం పాటుపడ్డారని వివరించారు. కొత్తపల్లి గ్రామంలో అసైన్డ్ భూములు చాలా వరకే ఉన్నాయని, పేదలకు పట్టాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి రూ.16లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే ముల్కనూరు ఎస్‌బీఐ నుంచి కొత్తపల్లి మీదుగా దామెర వరకు రోడ్డు మంజూరైందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడిన తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సతీశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి

- మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డి
- తీవ్ర జ్వరంతో ప్రచారానికి రాలేకపోతున్నట్లు ప్రకటన

హుస్నాబాద్, నవంబర్ 26 : హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత వొడితెల సతీశ్‌కుమార్‌ను ప్రజలందరూ ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డి కోరారు. తీవ్ర జ్వరంతో హైదరాబాద్‌లోని యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న ఆయన ఆదివారం నియోజకవర్గ ప్రజలకు తన సందేశం పంపించారు. తెలంగాణను దేశంలోనే నంబర్‌వన్‌గా తీర్చిదిద్దిన బీఆర్ఎస్ అభ్యర్థిగా మూడోసారి పోటీ చేసి ప్రజల ఆశీర్వాదం కోసం నిరంతర ప్రచారం చేస్తున్న సతీశ్‌కుమార్‌కు అన్నివర్గాల ప్రజలు తమ మద్దతును తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. నిస్వార్థ సేవాతత్పరుడు, మచ్చలేని నాయకుడు వొడితెలను మరోసారి అసెంబ్లీకి పంపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మార్పు పేరుతో ఇతర పార్టీల నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా రెట్టింపు ఉత్సాహంతో గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ప్రజలతో మమేకమై సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించి కారుగుర్తుకు ఓటు వేయాలని కోరాలని పిలుపునిచ్చారు. ఏమాత్రం ఎమరుపాటుగా ఉన్నా ఇతర నాయకులు లబ్ధిపొందే ప్రమాదం ఉన్నందున కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు రాబోయే మూడు రోజులు సతీశ్‌కుమార్ గెలుపే లక్ష్యంగా సైనికుల్లా పనిచేయాలని కోరారు.

## రసమయికి మద్దతుగా ప్రచారం

బెజ్జంకి, నవంబర్ 26 : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ లింగాల నిర్మల, జడ్పీటీసీ కవిత కోరారు. మండలంలోని గాగిల్లాపూర్‌లో ఆదివారం రసమయి బాలకిషన్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఈ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి మూడోసారి రసమయి బాలకిషన్‌ను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గాగిల్లాపూర్‌లో ప్రచారం చేస్తున్న ఎంపీపీ నిర్మల, జడ్పీటీసీ కవిత

## ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఏర్పాట్లు

**-కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్**



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రశాంత్ జీవన్ పాటిల్

సిద్దిపేట అర్బన్, నవంబర్ 26 : ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. ఆదివారం కలెక్టరేట్‌లో సూపర్‌వైజర్, అసిస్టెంట్ సూపర్‌వైజర్లకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ గురించి జిల్లా మాస్టర్ ట్రైనర్ ప్రధాన అధికారి అయోధ్యరెడ్డి బృందం ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. పట్టణ శివారులోని ఇందూర్ ఇంజినీరింగ్ కళాశాలలో జిల్లాలోని 4 నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు బ్లాక్‌లను సిద్ధం చేసినట్లు తెలిపారు. అనంతరం కౌంటింగ్ సూపర్‌వైజర్లు, సెక్టార్ అధికారులుగా నియమితులైన అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్వోలు గరిమా అగర్వాల్, బెన్ షాలం, ఎలక్షన్ సూపరింటెండెంట్ రామేశ్వర్, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్ పాల్గొన్నారు.

### స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్ పరిశీలన

సిద్దిపేట అర్బన్, నవంబర్ 26 : సిద్దిపేట పట్టణ శివారులోని ఇందూర్ ఇంజినీరింగ్ కళాశాలలో గల జిల్లాలోని 4 నియోజకవర్గాలకు సంబంధించి ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్లను పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సిద్దిపేట నియోజకవర్గానికి సంబంధించి రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్, ఓట్ల లెక్కింపునకు డీ బ్లాక్, హుస్నాబాద్ నియోజకవర్గానికి సీబ్లాక్, గజ్వేల్ నియోజకవర్గానికి ఈ బ్లాక్, దుబ్బాక నియోజకవర్గానికి ఏ బ్లాక్‌లను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్వోలు గరిమా అగర్వాల్, రమేశ్ బాబు, బన్సీలాల్, బెన్ షాలం పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు ఓటేయండి



పొట్లపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న డాక్టర్ అనురాగ్

హుస్నాబాద్‌రూరల్/అక్కన్నపేట, నవంబర్ 26 : హుస్నాబాద్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ అల్లుడు డాక్టర్ అనురాగ్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి, పందిల్ల, మహ్మదాపూర్, అక్కన్నపేట మండలంలోని గోవర్ధనగిరి, అంతకపేట, గౌరవెల్లి గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గానికి గ్రామ గ్రామాన బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, గ్రామపంచాయతీ భవనాలు నిర్మించి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం బం గారు తెలంగాణగా మారిందన్నారు. మరోసారి ప్రజలందరూ కారు గుర్తుకే ఓటు వేసి సతీశ్‌కుమార్‌ను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లకావత్ మానస, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజని, సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కారుతోనే అభివృద్ధి, సంక్షేమం



2వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ బోజు రమాదేవి

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 26 : బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్‌కు మద్దతుగా పట్టణంలోని వాడవాడల ప్రచారం ఉధృతంగా సాగుతున్నది. బీఆర్ఎస్‌కు చెందిన కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు బీఆర్ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బోజు రమాదేవి, మ్యాదరబోయిన వేణు, గూళ్ల రాజు, బొల్లి కల్పన, మిర్యాల రమేశ్, బొజ్జ హరీశ్, వాల సుప్రజ, నాయకులు పాల్గొన్నారు.